APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగిరివార్త న్యూస్ నెట్‌వర్క్



కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 09-02-2025 | సంపుటి : 15 | సంచిక : 203 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# బీజేపీదే ఢిల్లీ

- ఇక డబుల్ ఇంజన్ సర్కార్‌కు రంగం సిద్ధం
- ఆప్‌ను ఊడ్చి పారేసిన హస్తిన ప్రజలు
- జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ
- ఆప్ ఓటమి వేళ...సచివాలయంలో ఫైళ్ల సీజ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినీతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా

మిగతా 2వ పేజీలో...







# మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

- పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సప్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 408.40 కోట్లు తిరిగి చెల్లించేలా

మిగతా 2వ పేజీలో...

# కంగ్రాట్స్ రాహుల్ గాంధీ!

- కేటీఆర్ సెటైరికల్ ట్వీట్
- రాజధాని ఫలితాలు క్షణక్షణం ఉత్కంఠ లేపుతున్న సందర్భం

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ ఫలితాలు దేశవ్యాప్తంగా క్షణక్షణం ఉత్కంఠ రేపుతున్నాయి. ఉదయం 8గంటలకు బ్యాలెట్ ఓట్లతో ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియలో గంట గంటలకు ఫలితాలు తారుమారు అవుతున్నాయి. ప్రస్తుతం బీజేపీ 43స్థానాల్లో, ఆప్ 27 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉన్న 10స్థానాల్లో కేవలం వందల్లో లీడ్ కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ట్రెండ్ ఇలానే కొనసాగితే బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తాజాగా బీఆర్ఎస్

మిగతా 2వ పేజీలో...



## చిన్నచిన్న తప్పిదాలతోనే వికారాబాద్‌లో గెలవలేకపోయాం

- అధికారంలోకి వచ్చాక అనంతగిరిని అభివృద్ధి చేసుకుందాం!
- కాంగ్రెస్ నాయకులతో కమీషన్ వచ్చే పనులు మాత్రమేచేస్తారు

2లో

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

**బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరో వైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు.

2లో

## ఆప్ నుంచి.. ఢిల్లీ విముక్తి

- ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజే
- ఢిల్లీ ప్రజల ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం
- ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
- జీరోతో పోటీపడ్డ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ
- బిజెపి విజయోత్సవ సభలో మోడీ

ఆప్ నుంచి..కేజ్రీవాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తామన్నారు.

2లో

# కాషాయం నమోస్తుతే!

- దేశంలో వేరే పార్టీలు పోటీ చేయడం భవిష్యత్‌లో అనవసరమేమో?
- మోదీదెబ్బకు దేశమంతా కమలం పార్టీనే అధికారంలోకి వస్తుందేమో?
- కొన్ని దశాబ్దాలుగా అధికారంలో లేని రాష్ట్రాల్లో సైతం బీజీపీ హవా!
- వేరే వాళ్లకు అవకాశం ఇవ్వకుండా స్వీప్ చేస్తున్న బీజేపీ!
- మిగిలిన తెలంగాణ, తమిళనాడుపై కూడా కమలనాధుల కన్ను!
- ఈవీఎంలపై నెపం మోపినా వేస్ట్!
- మోదీచరిష్మా బలంగానడుస్తోంది.
- ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది? అన్నది పక్కనపెట్టి పరిశీలిద్దాం!

**చెన్నూరి అన్వేషి - నీలగిరివార్త ప్రత్యేకం :** ఇక ఏ ఎన్నికలు జరిగినా మోదీ ముందుఇతర పార్టీలు మోకరిల్లిక తప్పని పరిస్థితి ఏర్పడుతుందేమో! ఆలోచించాల్సిందే!అనేక విషయాలు బీజేపీ విజయానికి పనిచేస్తాయి. అది బయటకు చెప్పలేనివి కొన్ని అయితే మోదీ ఇమేజ్ పరిపాలన మరికొన్ని కమలంపార్టీకి అనుకూలంగా మారుతున్ననేపథ్యం.

**కొన్ని దశాబ్దాలుగా అధికారంలో లేని రాష్ట్రాల్లో సైతం బీజీపీ హవా!**

వరసగా గత కొన్నిదశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉంటున్న రాష్ట్రాల్లో సైతం బీజీపీ తన హవాను కొనసాగిస్తుడటం ఒక ఉదహారణగా చెప్పుకోవాల్సిన నేపథ్యం. ఒక్కటికాదు. రెండు కాదు దేశమంతా కాషాయ జెండా రెపరెపలాడనుంది. వేరే వాళ్లకు అవకాశం లేదనిపిస్తుంది ఇక ఇతర పార్టీలు. అంటే ప్రాంతీయ

మిగతా 2వ పేజీలో...






## అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు

**మందకృష్ణ మాదిగ**

**హైదరాబాద్- నీలగిరివార్త :** నిండు అసెంబ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసంగంలో రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమానించారన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకున్నార న్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్

మిగతా 2లో...

# కులగణన బోగస్!

- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే!
- కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజలకు గాడిద గుడ్డు చేతిలో పెట్టాడు
- ప్రశ్నించే గొంతులకు ఓటెయ్యండి.
- ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ ను ఛీ కొట్టారు.
- ప్రజల్ని మోసగించిన కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీఎన్నికల్లోహామీల్నినమ్మొద్దు

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** మోసపూరిత హామీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేస్తే తెలంగాణప్రజలకు గాడిద గుడ్డు చేతిలో పెట్టారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఏద్దేవా చేశారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పట్టభద్రుల సంకల్ప యాత్రలో మాట్లాడుతూ 14 నెలల క్రితం ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిందన్నారు. ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని, మహిళలందరికీ 25 వందల రూపాయలు ఇస్తామని, రైతు భరోసా 15000 ఇస్తామని, పింఛన్లు నాలుగు వేలకు పెంచుతామని, కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన హామీలు అమలు చేయడం లేదన్నారు. ఏ హామీ అమలు చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తే ప్రజలు తెలంగాణలో చేస్తున్న మోసాన్ని గమనించి ఫలితాల్లో గుండు సున్న ఇచ్చారన్నారు. ఢిల్లీ ప్రజలు కాషాయానికి జై కొట్టారని మోడీ నామస్మరణ చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగుల కోసం ఉపాధ్యాయుల కోసం

మిగతా 2వ పేజీలో...




# ఆర్థికమంత్రితో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

- రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే
- ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. 'రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం' అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ

మిగతా 2లో...

## స్థానిక ఎన్నికలకు స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

**జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌ల ఎంపిక**



**హైదరాబాద్ - నీలగిరివార్త :** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఎన్నికల సంఘం స్పీడ్‌ను పెంచింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ,

మిగతా 2లో...



## మోడీపై నమ్మకంతో బిజెపి గెలుపు

**ఢిల్లీ ఫలితాలపై చంద్రబాబు వ్యాఖ్య**

**అమరావతి- నీలగిరివార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఢిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు. '1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణలను తెలుగుబిడ్డ పీవీ తీసుకువచ్చారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. సంపద సృష్టిస్తేనే ఆదాయం

మిగతా 2లో...

ఆదివారం
09- 02- 2025

# ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

**బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశమిచ్చారు. 'ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం. ఈ సందర్భంగా అధికారంలోకి రానున్న బిజెపికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఓటు వేసిన ప్రజలకు వారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని నేను ఆశిస్తున్నాను. మేము అధికారంలో ఉన్న పదేళ్లలో ఆరోగ్యం, విద్య మౌలిక సదుపాయాల కల్పన రంగాల్లో ఎన్నో పనులు చేశాం. అయితే ఇప్పుడు నిర్మాణాత్మక ప్రతిపక్షంగానే కాకుండా ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేస్తూనే ఉంటాం. మేము అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసే మాధ్యమంగా భావించే రాజకీయాల్లోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.

## ఆప్ ఓటమి వేళ...సచివాలయంలో ఫైళ్ల సీజ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర ఓటమి ఖాయం కావడంతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం నుంచి ఏ ఒక్క ఫైల్ బయటకు వెళ్లొద్దని.. అన్ని రికార్డ్స్ భద్రపరచాలని ఆదేశించారు. గత పదేళ్లుగా ఆప్ అవినీతిపై బీజేపీ ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే. బీజేపీ అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో కాగ్ నివేదికలు ప్రవేశ పెడతామని ఇటీవల ప్రధాని మోడీ కూడా తెలిపారు.



## చిన్నచిన్న తప్పిదాలతోనే వికారాబాద్‌లో గెలవలేకపోయాం

- అధికారంలోకి వచ్చాక అనంతగిరిని అభివృద్ధి చేసుకుందాం!
- కాంగ్రెస్ నాయకులతో కమీషన్ వచ్చే పనులు మాత్రమేచేస్తారు

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**

చిన్న చిన్న తప్పిదాలతోనే వికారాబాద్‌లో బీఆర్ఎస్ గెలువలేకపోయిందని మెతుకు ఆనంద్ నిజాయితీ గల వ్యక్తి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మెతుకు ఆనంద్ లౌక్యం నేర్చుకోవాలని రెండుసార్లు గెలిపించిన వికారాబాద్ ప్రజల రుణం తీర్చుకునే ప్రయత్నం బీఆర్ఎస్ చేసిందని అందులో భాగంగానే వికారాబాద్ జిల్లా కావాలన్న ఐదు దశాబ్దాల కలను నెరవేర్చామన్నారు. తెలంగాణ భవన్‌లో వికారాబాద్ కార్యకర్తల, నేతల సమావేశం జరిగింది. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ వికారాబాద్‌ని జిల్లా చేసిన నాయకుడు కేసీఆర్ అని వికారాబాద్‌కు ఓ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ ఇచ్చింది కేసీఆర్ అన్నారు.

**అధికారంలోకి వచ్చాక అనంతగిరిని అభివృద్ధి చేసుకుందాం!**

అధికారంలోకి వచ్చినాక అనంతగిరి ని అద్భుతంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిద్దామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90శాతం పూర్తయ్యిందని కాంగ్రెస్ నాయకుల కేసులతోనే కొంత పనులు మిగిలిపోయాయన్నారు. నార్లాపూర్ దగ్గర ఒక పంపును కేసీఆర్ కూడా ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే వికారాబాద్ గ్రామాలకు సాగునీరు అందుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులతో అది సాధ్యం కాదని వాళ్లు కమీషన్ వచ్చే పనులు మాత్రమేచేస్తారన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోని మంత్రులు అందిన కాడికి దోచుకుంటూనే ఉన్నారని రాష్ట్రంలో రియల్ ఎస్టేట్‌ని సమూలంగా నాశనం చేశారన్నారు. రియల్ ఎస్టేట్‌తో పెద్ద ఆసాములే కాదని సామాన్య జనం కూడా లాభపడుతారన్నారు. ఆరు గ్యారంటీలని అడ్డమైన హామీలు ఇచ్చి రేవంత్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందని, రేవంత్ రెడ్డి పుణ్యాన మరో 15 ఏళ్ల వరకు తెలంగాణలో ఓట్లు అడిగే పరిస్థితిలో కాంగ్రెస్ ఉండదన్నారు.

## కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ

**4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపు**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో పర్వేశ్ వర్మ 4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆప్ అధినేత, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించారు. కాగా.. గెలుపు అనంతరం ఆయన ఓ ట్వీట్ చేశారు. హిందీలో 'జైశ్రీరామ్' అని రాసుకొచ్చారు. ప్రస్తుతంపర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ పేరు దేశ వ్యాప్తంగా సంచలనం కావడంతో ఆయన ట్వీట్ కూడా వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా.. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మను ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి పోటీదారుగా చెబుతున్నారు. ప్రవేశ్ వర్మ 1977 నవంబర్ 7న ఢిల్లీలో జన్మించారు. ఆయన భారతీయ జనతా పార్టీ (బిజెపి) సీనియర్ నాయకుడు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. అతని తల్లి పేరు రాంప్యారి వర్మ. ప్రవేశ్ వర్మ స్వాతి సింగ్‌ను వివాహం చేసుకున్నారు. ప్రవేశ్ వర్మ తన ప్రాథమిక విద్యను ఢిల్లీ పబ్లిక్ స్కూలులో పూర్తి చేశారు. దీని తరువాత అతను కిరోరి మాల్ కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్ డిగ్రీని పొందారు. అంతర్జాతీయ వ్యాపారంలో ఎంబీఏ పూర్తి చేశారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు నోటీసులు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు ఇండియన్ కోడ్ సెక్షన్ 35(3) ప్రకారం శుక్రవారం నోటీసులు జారీ చేశారు. గతేడాది మార్చిలో జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్యాలయంలోకి విధుల నిర్వహణకు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి వెళ్తుండగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించారని డీసీ అల్వాల్ పోలీసులకు 6 మార్చి, 2024లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆయన అనుచరులు భౌతికదాడికి ప్రయత్నించడంతో పాటు అసభ్యంగా మాట్లాడారని, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆయన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీసీ లిఖిత పూర్వకంగా పోలీసులను కోరారు. దీంతో దర్యాప్తు చేపట్టిన అల్వాల్ పోలీసులు ఎమ్మెల్యేతో పాటు మరో ఇద్దరికి నోటీసులను పంపారు.

# ఆప్ నుంచి.. ఢిల్లీ విముక్తి

- ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజే
- ఢిల్లీ ప్రజల ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం
- ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
- జీరోతో పోటీపడ్డ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ
- బిజెపి విజయోత్సవ సభలో మోడీ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**



ఆప్ నుంచి..కేజ్రీవాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం ముందుకెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టబోతుంది. బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢిల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..ఆప్ అరాచకాలు.. ఆడంబరాలకు ఇది అంతం అన్నారు.. మూడో సారి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాం. మోదీ గ్యారంటీలను ఢిల్లీ ప్రజలు నమ్మారు.. షార్ట్ కట్ రాజకీయాలకు షాకిచ్చి ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన దిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. దిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు దిల్లీని అహంకారంతో పరిపాలించారని అన్నారు. ఇక నుంచి దిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన. దిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు దిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు. హరియాణా, మహారాష్ట్రలో కూడా గొప్ప విజయం సాధించాం అన్నారు. దిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్. దిల్లీలో గెలిచామంటే దేశమంతా భాజపాను దీవించినట్లే. దిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ. మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ లాభం దిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. దిల్లీలో అభివృద్ధికి ఎవరు అడ్డు పడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. దిల్లీ అభివృద్ధి కోసం పగలు, రాత్రి పనిచేస్తాం. పూర్వాంచల్ ప్రజల ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరిచిపోలేం. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు దక్కాయి. దిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. దిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. దిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం' అని మోదీ హామీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ జీరోతో పోటీ పడిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గతకొంతకాలంగా హిందూగా నటించే ప్రయత్నం చేసి భంగపడ్డారని అన్నారు. దిల్లీలో చరిత్రాత్మక విజయం సాధించాం. ఈ విజయం కోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, వారికి కృతజ్ఞతలని అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో పార్టీ వరుస విజయాలు సాధిస్తోంది. దిల్లీ ప్రజలు మా పార్టీపై విశ్వాసం ఉంచారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనూ దిల్లీ ప్రజలు మా వెంట ఉన్నారు. 7 లోక్‌సభ సీట్లలోనూ మా పార్టీని గెలిపించారు. పేదలు, బలహీనవర్గాల జీవితాల్లో మార్పు తేవడమే మోదీ లక్ష్యం. దిల్లీలో సుపరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నాం. దిల్లీ ప్రజలు సురక్షితమైన తాగునీరు, మంచి రహదారులు కోరుకుంటున్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ.. అబద్ధాలు ఆడే పరిశ్రమ లాంటిదని ఎద్దేవా చేశారు.

# బీజేపీదే ఢిల్లీ

**మొదటిపేజీ తరువాయి..**

డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజ్రీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు.



ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

# కులగణన బోగస్!

**మొదటిపేజీ తరువాయి..**

భారతీయ జనతా పార్టీ అనేక ఆందోళన కార్యక్రమాలుచేపట్టడంతో పాటు లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్లామన్నారు. ఆ సమయంలోఇప్పటిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ ఆ పార్టీ మంత్రులు కానీ ఒక్కరు కూడా నిరుద్యోగుల పక్షాన పోరాడ లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ ప్రభుత్వం మాట తప్పిందని, మోడీ సర్కారు మాత్రం ఏడాది కాలంలో 9 లక్షల 25 వేల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. తెలంగాణ ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావి వర్గం తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఢిల్లీ ఫలితాలను స్ఫూర్తిగా తీసుకొని ఫిబ్రవరి 27 తేదీన జరిగే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ప్రశ్నించే గొంతుకలైన బీజేపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కాంగ్రెస్కు ఓటేస్తే డీఏ కోసం ప్రశ్నించేవారు ఉండరని పీఆర్ సీ కోసం డిమాండ్ చేసేవారు ఉండరన్నారు. బిజెపి అభ్యర్థులైన అంజిరెడ్డి, కొమురయ్య, సరోత్తమ్ రెడ్డిలను గెలిపిస్తే ప్రభుత్వం మెడలు వంచి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ ఒకటేనని అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పోటీలో ఉండడం లేదన్నారు. కాళేశ్వరం కేసు, ఫామ్ హౌస్ కేసు, డ్రగ్స్ కేసు,కార్ రేసుల్లో నిందితులను అరెస్టు చేసుకోవాలని హైకోర్టు, సుప్రీంకోర్టు తెలియజేసినా ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడం వెనుక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరం ఉంటామని ఒప్పందం కుదుర్చుకోవడమే అన్నారు. రెండు పార్టీల మధ్య ఒప్పందం మేరకే పోటీకి దూరంగా ఉన్నారని, అందువల్లే కేసీఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం లేదన్నారు. బీసీ కుల గణన మొత్తం బోగస్ అని, ఎన్నికల కమిషన్ లెక్కల ప్రకారం రాష్ట్రంలో మూడు కోట్ల 30 లక్షల ఓటర్లు ఉన్నారన్నారు. తాజాగా ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో రాష్ట్ర జనాభా మూడు కోట్ల 70 లక్షలు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర జనాభా నాలుగు కోట్ల 30 లక్షలకు పైగా ఉందన్నారు. 60 లక్షల మందిని సర్వేలో చూపెట్టక పోవడంవెనక ముస్లింలను బీసీలుగా చేర్చే కుట్ర దాగి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ముస్లింలను బీసీలుగా గుర్తించొద్దని డిమాండ్ చేశారు. బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొంద పెట్టాలని, అప్పుడే రేవంత్ సర్కార్ కు బుద్ధి వస్తుందన్నారు.

# కాషాయం నమోస్తుతే!

**మొదటిపేజీ తరువాయి.**

పార్టీలు కూడా తాము తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీకి తలవంచక తప్పదు.ఒకప్పుడుఉత్తర భారతానికే పరిమిత మయిన బీజేపీ ఇప్పుడు దక్షణాదిన కూడా విస్త రించింది. హర్యానా,మహారాష్ట్ర,ఒడిశా, ఆంధ్ర ప్రదేశ్‌లలో అధికారంలోకి వచ్చింది. బలహీనంగా ఉన్నచోట్ల పొత్తులతోనూ, బలమైన చోట ఒంట రిగా పోటీ చేస్తూ బీజేపీ స్వీప్ చేసేస్తుంది.

**మిగిలిన తెలంగాణ,తమిళనాడుపై కూడా కమలనాధుల కన్ను!**

ఇక తెలంగాణ, తమిళనాడుపై తర్వాత కమలనాధుల కన్ను పడుతుందని చెప్పాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. ఒడిశాలో కొన్ని దశాబ్దాలనుంచి బీజేపీఅధికారంలోకి రాలేదు. అక్కడ నవీన్ పట్నాయక్ పాతుకుపోయినా 2024 ఎన్నికల్లో మాత్రం ఆయనను ఓడించి ఒడిశా గద్దెనెక్కింది.

**ఈవీఎంలపై నెపం మోపినా వేస్ట్!**

ఈవీఎంల పై నెపం మోపినా వేస్ట్. ఎందుకంటే మోదీ చరిష్మా బలంగా పనిచేస్తుందని భావించడమే. ఒక రాష్ట్రంలో గెలుపు సాధించాలంటే కొన్నేళ్ల పాటు అక్కడ బీజేపీ ఫోకస్ చేస్తుంది. అక్కడ ప్రత్యర్థులను తనకున్న బలంతో అణిచివేయడం ప్రారంభిస్తుంది. ముందు జనం మైండ్ సెట్ చేస్తుంది. తర్వాత ఎన్నికల సమయానికి తాను ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బలహీనం కావడంతో రాష్ట్రాల్లో కూడా బీజేపీ తమ రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్మే పరిస్థితికి వచ్చింది. అందుకే ఇక దేశంలో ఇక ఏ పార్టీలూ మిగలవు. ఒకటే మిగిలే అవకాశాలున్నాయని విశ్లేషకులు సయితం అంటున్నారు. ఉన్న ప్రాంతీయ పార్టీలు బీజేపీ ముందు మోకరిల్లడం మినహా మరేమీ చేయలేని పరిస్థితి. అందుకే ఎన్నికల్లో ప్రత్యర్థులు గెలిస్తేనే జనం ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి కనిపిస్తోందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్న నేపథ్యం.

## ఆర్థికమంత్రితో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

**మొదటిపేజీ తరువాయి..**

అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు-రూపాయి విలువను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణవవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇది దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చాలా అస్త్రాలు తమ వద్ద ఉన్నాయని, అవసరం అయినప్పుడు వినియోగిస్తామన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు

**మొదటిపేజీ తరువాయి..**

యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో పాటే నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ బి.వెంకటేష్ నేత, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు, బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, వివిధ సంఘాల నాయకులు సాయి కృష్ణ, సుధాకర్ గండే, పిట్ట శ్రీనివాస్ రెడ్డి,పెద్దాపురం నరసింహ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, దాసన్న తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

**మొదటిపేజీ తరువాయి..**

జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

## కంగ్రాట్స్ రాహుల్ గాంధీ!

**మొదటిపేజీ తరువాయి..**

వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం '(ట్విట్టర్)లో సెటైరికల్ ట్వీట్ చేశారు. బీజేపీని గెలిపించినందుకు రాహుల్ గాంధీ కి కంగ్రాట్స్! అంటూ వ్యంగ్యాస్త్రం సంధించారు. ప్రస్తుతం అందుకు సంబంధించి ట్వీట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

# మోడీపై నమ్మకంతో బిజెపి గెలుపు

**మొదటిపేజీ తరువాయి..**

పెరుగుతుంది.. మౌలిక వసతులు వస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో 3వేల డాలర్ల (సుమారు రూ.2.63 లక్షలు) తలసరి ఆదాయం ఉంది. బిహార్‌లో తలసరి ఆదాయం ఇంకా 750 డాలర్లే ఉంది. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లాం. మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకం. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలికినట్టే. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ తలసరి ఆదాయం పెరిగింది. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్ గుజరాత్ అభివృద్ధికి కారణం. కొందరు నాయకులు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతి చేస్తున్నారు. కొందరు నేతల వల్ల రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

**మొదటిపేజీ తరువాయి..**

పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు ఆదివారం 9-2-2025 03



## గిద్దలూరులో క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరం



గిద్దలూరు.ఫిబ్రవరి 8 . నీలగిరి వార్త: శనివారం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో ఒంగోలుకు చెందిన హెచ్ సి జి ఎం ఎన్ అర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ నారు రమణ రెడ్డి పాల్గొని వైద్య సేవలు అందించారు,డాక్టర్ ఆదం హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు డాక్టర్ రమణ రెడ్డి (ఆర్.యమ్.ఓ) మాట్లాడుతూ,ప్రతినెలా రెండావా శనివారం ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరం నిర్వహిస్తున్నా మన్నారు. డాక్టర్ రమణా రెడ్డి మాట్లాడుతు ఎన్టీఆర్ వైద్య సేవా క్రింద క్యాన్సర్ చికిత్సకు వైద్యం చేయడం జరుగుతుంది అని అన్నారు గిద్దలూరు పరిసర ప్రాంత ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో స%శీ%ద్రాపతి ప్రభాకర్ , అసోసియేట్ మేనేజర్ మార్కెటింగ్ ,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికలలో వికసించిన కమలం సంబరాలు చేసుకున్న బీజేపీ నాయకులు



మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 8,నీలగిరి వార్త : శనివారం ఢిల్లీ ఎన్నికలలో బీజేపీ 27 సం ల తరువాత ఘన విజయం సాధించి న సందర్భంగా జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు,మాజీ జిల్లా అధ్యక్షులు పి వి శివా రెడ్డి గారితో కలసి మార్కాపురం పట్టణము లోని దోర్నాల సెంటర్ నందు భారతీయ జనతా పార్టీ నాయకులు టపాసులు పేల్చి స్వీట్స్ పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. రాష్ట పజిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే రోజుల లో ఆంధ్ర ప్రదేశ్ లో బీజేపీ బలమైన పార్టీ గా రూపొందడానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు శాసనాల సరోజినీ, కృష్ణ రావు, పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు, బొంతల కృష్ణ, మద్దెల లక్ష్మి, సతీష్, మర్రిపూడి రామకృష్ణ, వాసవి ప్రియ, బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రజా దర్బార్ " కార్యక్రమం

మార్కాపురం, ఫిబ్రవరి 8,నీలగిరి వార్త,:





శనివారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణం లోని జవహర్ నగర్‌లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం( ఎమ్మెల్యేలు క్యాంప్ కార్యాలయం)లో "ప్రజా దర్బార్ "కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలకు అర్జీలు ఎమ్మెల్యే గారికి సమర్పించారు. అప్పటికప్పుడే కొన్ని సమస్యలకు అధికారులు పరిష్కారం చూపి త్వరలోనే మిగతావి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నుండి స్ఫూర్తి పొంది ఈ కార్యక్రమాన్ని రూపొందించామని ప్రజలు చిన్న సమస్యలకే మంగళగిరికి వెళ్లకుండా ఇక్కడికిక్కడే పరిష్కారం చూపిస్తామని అన్నారు.ప్రజా దర్బార్ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఇక ప్రతి శనివారం ఇదే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ప్రజలు ఏ సమస్యలు ఉన్న కూడ సమస్యలను మా దృష్టికి, అధికారులు దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజాదర్బార్ లో మొత్తం 140 అర్జీలు వచ్చాయి. వాటిలో 49 అర్జీలు మార్కాపురం పట్టణం, 41 అర్జీలు మార్కాపురం మండలం నుండి, 31 అర్జీలు కొనకనమిట్ల మండలం నుండి, 19 అర్జీలు పొదిలి మండలం నుంచి వచ్చాయన్నారు.

## దేవరకొండ ఖిల్లా పార్క్ సందర్శన

### లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు



దేవరకొండ నీలగిరి వార్త
చారిత్రాత్మక కట్టడాలను భావితరాలకు తెలియజేశాల్సిన అవసరం ఎంతైనా ఉందని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం చేరుపెల్లి రాజేష్ అన్నారు. శనివారం ప్రాచీన చరిత్ర కలిగిన దేవరకొండ ఖిల్లా దుర్గం లోని నూతనంగా నిర్మించిన పార్కును పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తిలకింపజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 800 సంవత్సరాల క్రితం రేచర్ల వెలమనాయక నిర్మించినటువంటి శిల్పకళా సంపదతో కూడిన ఖిల్లా దుర్గం అని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు విద్యతోపాటు వినోదం, విజ్ఞానం ప్రకృతి పర్యావరణం అవగాహన కల్పిస్తూ సామాజిక సేవ పట్ల స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల చరిత్రను తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.



మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో భీష్మఏకాదశి శనివారం సందర్భంగా దేవాలయం లో భక్తుల కోలాహల నడుమ శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మన్యుసూక్తం మంత్రంతో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన, స్వామివారికి అరటి పండ్లను పులిహోర ప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్ర పుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు కార్యక్రమంలో అలహరి నరసింహాచార్యులు మూడుంబై అన్వేష్ కుమారాచార్యులు ,ఈవో టీవి చలపతి గురునాథం కామిశెట్టి సీతారావమ్మ, సందీప్ రెడ్డి నాగరాజు భక్తులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికల దృష్ట్యా శిక్షణ కార్యక్రమాలను నిర్వహణ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికల దృష్ట్యా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీఓ, ఏపీఓ, ఓపిఓ లకు మొదటి దఫా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 27 న జరుగనున్న మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం కేటాయించిన సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. శిక్షణ తరగతులో తెలిపిన ప్రకారంగా విధులకు హాజరుకావాలని తెలిపారు. ఈ నెల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు ఆయా సామాగ్రిని తీసుకొని పరిశీలించి కొని, కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేసిన వాహనాల్లో వెళ్ళాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తదుపరి ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ సిబ్బంది ఎజెంట్లకు సీటింగ్ ఏర్పాట్లు, సీక్రెట్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 27 న జరిగే ఎన్నికలు ఉదయం 8 గంటల నుండీ సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కు ముందు మాక్ పోలింగ్ ఎజెంట్ల సమక్షంలో నిర్వహించాలని, బ్యాలెట్ బాక్స్ లకు సీలింగ్ వేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు బయటి వ్యక్తుల ఎవరిని కూడా అనుమతించకూడదని, 200 మీటర్ల లోపు ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. ప్రతీ 2 గంటలకు ఒకసారి పోలింగ్ వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ప్రిసైడింగ్ అధికారి డైరీ సిద్ధం చేయాలని, అన్ని రిపోర్టులు తో పాటు, సీల్ వేసిన బ్యాలెట్ బాక్స్ లను రిసెప్షన్ కౌంటర్ లో అందజేయాలని తెలిపారు%ఎ%. ఈ శిక్షణలో ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు నిర్వహించాల్సిన బాధ్యతలు, విధుల గురించి మాస్టర్ ట్రెయినర్స్ రామకృష్ణ, లక్ష్మణ్ లు వివరించారు. బ్యాలెట్ బాక్స్ సీలింగ్, వినియోగం పై ప్రాక్టికల్ గా వివరించారు. రెండవ శిక్షణ త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని సీపీఓ రాజారాం తెలిపారు. శిక్షణ తరగతులు హాజరు కాని ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనలో కడియం శ్రీహరి పాత్ర కీలకమైనది

### జాతి తరపున కడియం శ్రీహరికి ధన్యవాదాలు

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ఎస్సీ వర్గీకరణ అంశంలో నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నుండి నేటి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం వరకు మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పాత్ర ఎంతో కీలకమైనదని ఆయన కృషి వల్లనే వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదం పొందిందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.శుక్రవారం నాడు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ నివేదిక అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా కడియంని వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఒప్పించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయించిన ఘనత కడియం శ్రీహరి గారిదని, ఆ తరువాత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయించి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని తీసుకొని ఢిల్లీ వెళ్లి వర్గీకరణ కావాలని ప్రధానమంత్రి గారిని కోరిన ఘనత కూడా కడియం శ్రీహరి గారికే దక్కుతుందని వారు అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని, కాంగ్రెస్ అధిష్టానాన్ని మెప్పించి వర్గీకరణ నివేదిక అసెంబ్లీలో ఆమోదం పొందడంలో కడియం శ్రీహరి ఎంతో కీలకంగా పని చేశారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలో పూర్తి అయినందున వెంటనే జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్లపల్లి రాజేందర్ మాదిగనాయకులుతాల్లపల్లి సుదాకర్ అరూరి సాంబయ్య, తాల్లపెల్లి మేరీ బీమా వినయ్, ఈరమహెందర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్‌కు జై కొట్టిన ఢిల్లీ ప్రజలు

### బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి తోనే మనసంతా.. మన నరేంద్ర మోడీతోనే మేమంతా అని చాటిన ప్రజలకు కృతజ్ఞతలు. వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం వరంగల్ చౌరస్తాలో ఈరోజు ఢిల్లీ ఫలితలలో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో ముందజలో వుండి ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్బంగా జిల్లా బిజెపి శ్రేణులు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దాదాపు 27ఏళ్ళ తర్వాత ప్రజలు ఢిల్లీ పీఠానికి పట్టం కట్టారని, ఢిల్లీ ప్రజలు చీపిరితో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని, అవినీతి,కుంభకోణాలు, జైలు పార్టీలు మాకు వద్దని ఢిల్లీ ఓటర్లు భావించారన్నారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని, మేధావి వర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మేధావి వర్గం, ఉద్యోగ ఉపాద్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో మీ సమస్యల గురించి ప్రశ్నించేది బీజేపీ ఒక్కటే అని గంట రవికుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన బీజేపీనే గెలుస్తుంది

### భాకం హరి శంకర్ వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
అవినీతి ఆప్ పార్టీనీ తిరస్కరించి.బిజెపికి మద్దతు తెలిపి గెలిపించిన డిల్లి ప్రజలకు, బిజెపి గెలుపునకు కృషి చేసిన కార్యకర్త ల కు ధన్యవాదాలు శుభాకాంక్షలు .త్వరలో వరంగల్ లా జరగబోయే %+జివీజ% ఎన్నికల్లో మేయర్ పీటాని కైవసం చేసుకుంటాము .రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో వార్డ్ మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ లు ను గెలిచి బీజేపీ సత్తా చాటుతం తెలంగాణ లో ఏప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ నే అధికారం లోకి వస్తది .వరంగల్ జిల్లాలో కాంగ్రెసు పార్టీ త్వరలోనే కనుమరుగు అవుతుంది. దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన ప్రజలు బీజేపీని ఆదరిస్తూ అధికారాన్ని కట్టబెడుతున్నారు, నేడు ఢిల్లీ ఎన్నికల ఫలితాలలో ప్రజలు అవినీతి ఆప్ పార్టీ నీ తిరస్కరించి బీజేపీ కి పట్టం కట్టారు దేశం లొ నరేంద్ర మోడి మచ్చ లేని పాలన, సురక్షితమైన భారత్, డబుల్ ఇంజన్ సర్కార్ ఐతే అభివృద్ధి జరుగుతుంది అని ప్రజల ఇచ్చిన తీర్పుగా భావించాలి. డిల్లి ప్రజలకు మరియు బీజేపీ కార్యకర్తలకు శుభాకాంక్షలు దేశం లొ ఎక్కడ ఎన్నికలు జరిగిన కాంగ్రెసు పార్టీ కనుమర్గు అవుతు వస్తుంది వరంగల్ జిల్లా లో కుడా స్థానిక సంస్థ ఎన్నికలో బీజేపీ సత్తా ఏమిటో చూపిస్తాం, అలాగే %+జివీజ% మేయర్ పిట్టాని బీజేపీ ప్రజల మద్దతు తో కైవసం చేసుకుంటాం డిల్లి లొ కాంగ్రెసు వచ్చిన ఫలితాలే వరంగల్ లో కూడా వస్తాయి, వరంగల్ ప్రజలు రాబోవు ఎన్నికల్లో బీజేపీ ని ఆదరించి బీజేపీ పక్షాన వుండాలని కోరుకుంటు ప్రజల పక్షాన అవినితి పై నిరంతరం పోరాటం చేస్తూ మి కొరకు ఎల్లపుడూ అందుబాటులో బీజేపీ వుంటుంది .

# కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ

**ఎమ్మెల్సీ ఎన్నికల విధుల పట్ల వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 08:
మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు.ప్రజావాణి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందు న.అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు.ప్రజలందరూ తేదీ 10.02.2025 సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలందరూ గమనించి సహకరించాల న్నారు.

# రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

**- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా సంబరాలు చేసుకున్న ఎల్కతుర్తి మండల బిజెపి శ్రేణులు**

**- బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చౌరస్తాలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచడం జరిగింది**





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలోని చౌరస్తాలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచారు ఈ సందర్భంగా ఎల్కతుర్తి బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతు ఢిల్లీ ఫలితాలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై ప్రజల విశ్వాసానికి నిదర్శనం అని, మోదీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకం అని, ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడం శుభపరిణామం అని డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని బీజేపీ హామీలను ప్రజలు నమ్మి బిజెపికి 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ లో పగ్గాలు అప్పచెప్పరు అని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం అని,ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డు ఇచ్చి వారి స్థాయిని తెలియజేశారు అని అన్నాడు. ఈ సందర్భంగా ఈ గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ అభినందనలు తెలియాజెస్తున్నము అని అన్నారు ఈ సంబరాలలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి బోనాలు





భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున ఇంటింటా ఆడపడుచులు పెద్దమ్మ తల్లికి నైవేద్యంబోనం సమర్పించి అమ్మవారికి సాంస్కృతిక నృత్యాలతో నాట్యం చేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# నేటినుంచి రేణుకాదేవి వార్షికోత్సవ వేడుకలు

**మూడురోజుల పాటు నిర్వహణకు ఏర్పాట్లు చేసిన గౌడ సంఘం నేతలు**

**విద్యుత్ దీపాలతో విరాజిల్లుతున్న దేవాలయం**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 08:

నేటి నుంచి జరిగే శ్రీ మాత రేణుకాదేవి ఆలయ 20వ వార్షికోత్సవ వేడుకలకు దేవాలయం ముస్తాబైంది. హవేలి ఘనపూర్ మండలం కుచన్ పల్లి గ్రామంలోని శ్రీ మాత రేణుకాదేవి వింశతి ఆలయంలో మూడు రోజుల పాటు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గౌడ సంఘం నేతలు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాల యాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఉత్సవాల్లో భాగంగా ఆదివారం



మొదటి రోజు దుర్గమ్మ అమ్మవారికి, పోచమ్మ అమ్మవారికి,నల్ల పోచమ్మ అమ్మవారికి,ఈ దేవతలకు గ్రామంలోని ప్రతి ఇంటింటా బోనాలతో డప్పు చప్పుల్లతో,బ్యాండ్ వాయు ద్యాలతో,పోతరాజుల నృత్యాలతో ఆటపాటలతో వెళుతూ అమ్మవార్లకు బోనాలను ఘనంగా సమర్పిస్తారని గౌడ సంఘం అధ్యక్షులు దమ్ము వెంకటేశం గౌడ్,వీరప్ప గారి వెంకట్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ జాండ కాడి దేవ గౌడ్,వీరప్ప గారి యాద గౌడ్ లు తెలిపారు. సుప్రభాతం,దీపారాధన గణపతిపూజ, మహాభిషే కము,అలంకరణ,మంగళ హారతి,మంత్రపుష్పంతో పాటు గ్రామదేవతలకు బోనాల ఊరేగింపు జరుపుతారు. సోమవారం శ్రీ రేణుకాదేవి కళ్యాణం తో పాటు అమ్మ వారికి ఓడిబియ్యం సమర్పణ, తీర్థ ప్రసాద వితరణ, అన్నదానం జరిపేందుకు గౌడ సంఘం నేతలు ఏర్పాట్లు చేశారు.మంగళవారం శ్రీ రేణుకమాత (ఎల్లమ్మ) బోనాలు ఊరేగింపు జరుపుతున్నారు.మూడు రోజుల పాటు వేడుకలకు హవేలి ఘనపూర్ మండలం లోని ఆయా గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గౌడ సంఘం ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# పర్యాటకుల కోసం నిర్మించే కాటేజీల పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 08:

మెదక్ జిల్లా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ సమీపం లో అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటకుల కోసం నిర్మి స్తున్న కాటేజీ నిర్మాణ పనులను సంబంధిత ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్,లతో కలిసి శని వారం ఉదయం కలెక్టర్ పరిశీలించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పర్యా టక ప్రాంతంగా విరాజిల్లుతూ ప్రకృతి రమణీయతను



ఆకలింపు చేసుకుని పర్యాటకుల మదిని ఆకర్షించే చూడ చక్కని ప్రదేశాలు కలవని ఇందులో అర్బన్ ఫారెస్ట్ పార్క్ చూడ చక్కని ప్రదేశమన్నారు. పర్యాటకుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని కాటేజీలు నిర్మాణం చేపట్టి ఉపయోగంలోకి తీసుకువచ్చిన ట్లయితే ఆదాయ మార్గాలు మెండుగా ఉంటాయని తెలిపారు. మొత్తం 32 కాటేజీలు నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం పది కాటేజీలు నిర్మాణం పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నాయని 22 నూతనంగా వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయన్నారు.నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావా లన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధవి లత, సంబంధిత అటవీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా కార్యనిర్వకవర్గ సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉ పాధ్యాయ సంఘం (తపస్) కామారెడ్డి జిల్లా కార్యనిర్వకవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కాకొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి , పాల్గొని వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జాతీయ వాద విధానాన్ని అనుకరిస్తున్న అభ్యర్థులను బలపరుద్దామని వివరించారు ,వారికి సంపూర్ణ మద్దతు తపస్ నుండి ఉంటుందని వారు తెలిపారు . టీచర్ల సమస్యల పరిష్కారానికై శాసన మండలిలో గళం విప్పుతామని, సమస్యల పరిష్కారా నికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సం దర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మం లో , తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు తో పాటు తపస్ జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొనేకర్ సంతోష్, రాష్ట్ర బాధ్యులు రామచంద్రం, భాస్కరాచారి. జిల్లా భాద్యులు ఆంజనేయులు, సత్యనారాయణ, సంతోష్, అన్ని మండలాల అద్యక్ష, కార్యదర్శులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు



**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో నిర్మాణాల అనుమతుల కోసం పరిశీలన**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.
బల్దియా పరిధిలోని హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో నిర్మాణాల అనుమతుల మంజూరు కోసం దరఖాస్తులు సమర్పించిన నేపథ్యం లో కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.భవన నిర్మాణ అనుమతుల కోసం హన్మకొండ పరిధి లో హంటర్ రోడ్, కాకతీయ యునివర్సిటీ సమీపం లోగల శ్రీ సాయినగర్ కాలనీ వరంగల్ పరిధి మెట్ల బావి ఆరేపల్లి ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి కొలతలు వేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మా ట్లాడుతూ నగరవాసులు భవన నిర్మాణాలు చేపట్టడానికి టిజీ-బిపాస్ ద్వారా అనుమతుల జారీ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వారు నమోదు చేసిన వివరాలు సరి పోల్చుకొని వాస్తవ సమాచారం నమోదు జరిగిందో లేదో తెలుసుకొని చట్టంలో పేర్కొన్న నిబంధనల మేరకు నిర్దేశిత ప్రమా ణాలు పాటిస్తే, బడా భవన నిర్మాణాలకు అక్యుపెన్స్ సర్టిఫికెట్‌తో పాటు నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తామని కమిషనర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడెకర్ ఏసీపీ రజిత తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా చెన్నకేశవ స్వామి కళ్యాణం

**- పాల్గొన్న కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి...**



కూకట్ పల్లి ఫిబ్రవరి 8 నీలగిరి వార్త
ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఉత్సవాల్లో బాగంగా స్వామి వారి కళ్యాణోత్సవము కన్నుల పండవగా వైభవంగా జరిగింది. కల్యాణోమహోత్సవానికి వరంగల్ పట్టణాభివృద్ధి సంస్థ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఉడుత సంగీతమహేందర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఆర్షం అశోక్ పిఎసిఎస్ డైరెక్టర్ సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ ఉడుత రాజేందర్, సాంబయ్య, కీత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోనుగోటి సత్యనారాయణ, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కిన్నెర ప్రేమ్ చంద్, సీనియర్ నాయకులు మానగాని సాంబమూర్తి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ వరుణ్ గాంధీ, రాంబాబు, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో ఆశ్రమంలో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం

**"సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ"**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 8
మునగాల: మండలపరిధిలోని ముకుందాపురం గ్రామ పంచాయతీలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో హైదరాబాదు నగరం కుత్బుల్లాపూర్ నియో జకవర్గ పరిధిలో ఉన్న బాచుపల్లి గ్రామానికి చెందిన. ఎల్.ఎల్.బి ఇంటిగ్రేటెడ్ గోల్డ్ మెడలిస్ట్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేంద్ర యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా జాస్తి బంగారు లక్ష్మి. పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకు. అన్న వితరణ కార్యక్రమం కు ఆర్థిక సహాయాన్ని అందించారు,ఇట్టి కార్యక్ర మానికి మండలపరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉ ద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ పాల్గొని అన్నవితరణ కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతిఒక్కరు ఇలా బంగారు లక్ష్మిణి ఆదర్శంగా తీసుకుని.వారి వారికుటుంబంలో జరిగే వివిధకార్యక్రమాల సందర్భంగా,వారికి అందుబాటులో ఉన్న.వారికి తెలిసిన. వృద్ధాశ్రమాలలో అనాధ శరణాలయాలలో,ఉన్న వారికి. వారికి తోచిన విధంగా తోడ్పాటు నందించి.వారికిఅండగానిలవాలని ప్రతి ఒక్కరూసేవా దృక్పథంతో, ముందుకు రావాలని ఇలాంటి ఆశ్రమాలనుఆధునిక దేవాలయాలు గా భావించి నిరాదరణకు గురైన వృద్ధులకు మానసిక వికలాంగులకు అనాధ పిల్లలకు అండగా నిలిచి ఏ ఒక్కరూఆకలితో అలమటించకుండా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి శ్రీనివాసరావు,చెర్వుపల్లి లింగయ్య, ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ,ఆశ్రమకోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శిగా సురేష్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత సంఘం ఆధ్వర్యంలో ఈనెల ఫిబ్రవరి 4 5 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ కేంద్రంలో పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిర్వహించడం జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్లో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సురేష్ ని రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల అసమాన త్యాగాల మీద ఏర్పడిన విద్యార్థి సంఘం తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను ఇచ్చినందుకు విద్యారంగ సమస్యలపై ప్రజా సమస్యలపై కార్మిక సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తానని సురేష్ పేర్కొన్నారు అంతేకాకుండా మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు విద్యార్థుల ఫీజుబకాయలు ఇవ్వకపోవడం ప్రభుత్వ వసతి గృహాలలో మెనూ ప్రకారం నిధులు విడుదల చేయకుండా విద్యార్థులను పౌష్టికాహారానికి దూరం చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ విధానం మార్చుకోకపోతే విద్యార్థులు అందరిని చైతన్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోచంపల్లి రమణారావు



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు పోచంపల్లి రమణారావు మా ఎమ్మెల్యే మునుముందు అనేకమైన ఉన్నత పదవులు అధిరోహించాలని ఉత్తమమంత్రులుగా ఎదిగి బోనగిరి శాసనసభ ప్రజలందరికీ సేవ చేయాలని కోరుకొన్నారు. ఇంకా ఈ పత్రిక సమావేశంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ఉపా దేవులపల్లి రంగారావు, చెన్నూరి లక్ష్మీ నరసింహారావు, దేశ్ముఖ్ రమా కుమార్, మంత్రి సునీల్, దేవులపల్లి అశోక్ కుమార్, గూడ జయరాం, కానాల, పంద్ర ప్రగడ లక్ష్మణ్ రావు, శ్యాంసుందర్రావు, ఆకార రమేష్ కుమార్, దానం రామేశ్వరరావు , చందు పట్ల విశ్వేశ్వరరావు పోచంపల్లి విక్రమ ఆదిత్యతదితర బ్రాహ్మణ నాయకులు పాల్గొని ఎమ్మెల్యే కి ఆశిష్ పూర్వకశుభాకాంక్షలు తెలియజేశారు.

## హస్తినలో ఎగిరిన కాషాయజెండా

**ఈ గెలుపుతో భారతీయ జనతా పార్టీ లో నూతనోత్సాహం**

**తెలంగాణలో కాషాయజెండా ఎగరవేయటమే లక్ష్యం**

**విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న ...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,**

**శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మొన్న జరిగిన ఢిల్లీ పోరులో మన ప్రియతమ ప్రధాని, మహానేత నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగరేసిన సందర్భంగా మియాపూర్ బస్ డిపో ఎదుట కార్యకర్తలు, నాయకులతో కలిసి విజయోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తినలో కాషాయజెండా ఎగరవేయటం చాలా ఆనందంగా ఉందన్నారు, 27 సంవత్సరాల తరువాత ఈ ఎన్నికల్లో గెలిచమని,ఈ గెలుపు భారతీయ జనతా పార్టీ లో నూతనోత్సాహం నింపిదన్నారు, సమయం పట్టచ్చేమో గాని అవినీతి మీద నీతి విజయం సాధిస్తుందని , స్కాం లు చేసే వాళ్ళకి ఇది ప్రజలు ఇచ్చిన చెంపపెట్టు లాంటి తీర్పు అని అన్నారు,ఇక తెలంగాణలో కాషాయజెండా ఎగరావేయటమే లక్ష్యమని, తెలంగాణ లో ఏ ఎన్నిక జరిగినా భారతీయ జనతా పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు, కార్యకర్తలు, నాయకులు, అంభిమానులు అందరూ సిద్ధంగా ఉండాలని కాషాయజెండా ఎగరేసేవరకు శ్రమిద్దామని సూచించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా విజయోత్సవ సంబరాలు



**నీలగిరి వార్త గరిడేపల్లి.**

గరిడేపల్లి మండల కేంద్రము లో నరేంద్ర మోడీ సారాధ్యంలోని భారతీయ జనతా ప్రభుత్వం ఢిల్లీలో సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. శనివారం భాజపా మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సంక్షేమం, ప్రజా హితమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీని అక్కున చేర్చుకుని ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీదే అధికారం అన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు. సీనియర్ నాయకులు పోలిశెట్టి అంజయ్య, రామినేని కృష్ణయ్య, నాయకులు చిత్తలూరి సోమయ్య, ఎడవల్లి బాటసారి, బొమ్మ బాలకృష్ణ, అనంత గురువయ్య, నర్సింగ్ నాగ సైదులు. తాళ్ల నరేష్. మోదాలగంగాధర్. గంద్ర వెంకటరెడ్డి. బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

**ఓలింగ నామస్మరణతో మారుమోగిన తాడువాయి గ్రామం**







**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి**

మునగాల:మండల కేంద్రంలోని తాడువాయి గ్రామంలో శ్రీ గురుప్ప స్వామి, లింగమం తులస్వామి మరియు పరివార దేవతా సమేత కీర్తి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తాడువాయి గ్రామం శనివారం జన సంద్రోహరంగా మారడంతో కోలాహలంగా కనిపించింది. గ్రామంలో 6వ తారీకు నుండి 8వ తారీకు (శనివారం) ప్రత్యేక పూజలు నిర్వహించి శనివారం ఉదయం 9:15 నిమిషాలకు ధ్వజ సంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ స్వామివారిని దర్శించుకుని కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుండి వచ్చిన బంధువులు భక్తులు పాల్గొన్నారు.

## మునగనూరులో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవం

**తుర్కయంజాల్ నీలగిరి వార్త (పిబ్రవరి8) :**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరులో కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.

శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి సం కల్పించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లిమల్ రెడ్డి యాది రెడ్డి ,యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి లు ,తమ కుటుంబ సమేతంగా హాజరై ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు భారీ సంఖ్యలో హాజరై, ఆలయ నిర్మాణ కార్యక్రమానికి తమ మద్దతు తెలియజేశారు. ఎల్లప్పుడూ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రజలు హర్షం



వ్యక్తం చేస్తూ, ఆలయ నిర్మాణం ద్వారా సమాజానికి శ్రేయస్సు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ మహోత్సవ కార్యక్రమం భక్తుల ఉత్సాహం, భజనలు, మంగళ వాద్యాలతో ఆనందంగా, భక్తి పరవశంగా సాగింది. శంకుస్థాపన అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ నిర్వహించి, ఈ పవిత్ర సందర్భాన్ని మరింత ఘనంగా నిర్వహించారు.

## జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిని పరిశీలించిన జర్నలిస్టు నాయకులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి మండల పరిధిలోని జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని శనివారం టీయూడ బ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు నాయకులు పరిశీలించారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలంలో కొంతమంది అక్రమంగా ప్రవేశించి గది నిర్మాణం చేపడుతున్నారని తెలుసుకున్న జర్నలిస్టు నాయకులు శనివారం సదరు భూమిని పరిశీలించారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కృషితో చందానగర్ లోని సర్వే నెంబరు 174లో ఒక ఎకరా స్థలాన్ని గతంలోనే ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చేతుల మీదుగా సదరు స్థలంలో జర్నలిస్టులు ఏడాది క్రితం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా శుక్రవారం ఓ వ్యక్తి సదరు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి గదినిర్మానం చేపడుతున్నాడని తెలుసుకున్న టియుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా,ప్రెస్ క్లబ్ నాయకులు వెనువెంటనే స్పందించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి పనులను నిలుపుదల చేయించారు. ఈ మేరకు శనివారం ఉదయం స్థానికంగా పర్యటించి జర్నలిస్టుల ఇంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెక



పూడి గాంధీ సంకల్పంతో సంవత్సరం క్రితమే జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం చందానగర్ సర్వేనెంబర్ 174లో 1 ఎకరా స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందన్నారు. సదరు స్థలం చుట్టూ ఫెన్సింగ్, మట్టి ఫిల్లింగ్ పనులను సోమవారం నుండి అధికారికంగా చేపడుతామని తెలిపారు. ఈ విషయమై సంబంధిత అన్ని శాఖల అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ విఠల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, సీనియర్ జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు పగౌరవ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి. సాగర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎండి. ఖదీర్,జర్నలిస్టులు సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ గడ్డ బిజెపి అడ్డా - ఢిల్లీలో రెపరెపలాడిన కాషాయ జెండా





**హయత్ నగర్ నీలగిరి వార్త (పిబ్రవరి 8):**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఎల్బీనగర్ నియోజక వర్గం పరిది, మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ బొమ్మల గుడి చౌరస్తా నుండి జాతీయ రహదారి మీదుగా ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షులు పారంద సాయి ఆధ్వర్యంలో కుంట్లూరు రోడ్డు నుండి ప్రగతి నగర్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, సి.ఎస్, ఆర్. కాలనీ, వరద నగర్ ఆకాష్ నగర్, వీరన్న గుట్ట, అంజలి రెసిడెన్సి,స్వాతి రెసిడెన్సీ నుండి పుల్లారెడ్డి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించుకుని బాణాసంచాలు కాల్చి మిఠాయిలు తినిపించుకొని విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి పార్టీ విజయం సాధించిందని ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించడం, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తోందన్నారు. అలాగే తెలంగాణాలో కూడా సత్తా చాటిన బీజేపీ రాబోయే కాలంలో తెలంగాణాలో బలోపేతం అవుతుందని అన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో మోదీ చేసిన అభివృద్ధికి ఇదే ఒక నిదర్శనం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో నవీన్ రావు,ఎల్లారెడ్డి, మోహన్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్,కడారి యాదగిరి, శ్యాంసుందర్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి,సోమనాథ్, %దీ%.నరసింహుడు, రాధాకృష్ణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాధవ్ రెడ్డి,రఘు రామ్ రెడ్డి, రోహిత్ రెడ్డి, జయ తేజ,సంజీవ రెడ్డి,సతి రెడ్డి,రత్నాకర్ రెడ్డి మరియు బీజేపీ అభిమానులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంబరాలు జరుపుకున్న సూర్యాపేట బిజెపి నాయకులు



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని బిజెపి కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పాల్గొని నాయకులకు స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి సంకినేని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఢిల్లీ లో అవినీతి ఆమ్ ఆద్మీ పార్టీ ని ఓడించి చారిత్రాత్మక తీర్పును ఢిల్లీ ప్రజలు అందించారని అన్నారు. అవినీతి నిర్మూలన లక్ష్యంగా ఏర్పాటు అయిన ఆమ్ ఆద్మీ పార్టీ తన సిద్ధాంతాలను గాలికి వదిలేసిందని, అప్ నాయకులు అవినీతి లో కూరుకుని పోయారని ఆయన అన్నారు. బిజెపి ని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. దేశంలో కాంగ్రెస్ కనుమరుగై పోతుందని, అన్ని రాష్ట్రాలలో ప్రజలు బిజెపిని గెలిపించి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో దేశవ్యాప్తంగా బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రములో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు. అవినీతి కాంగ్రెస్, బిఆర్ ఎస్ లకు వ్యతిరేకంగా బిజెపి తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. బిజెపి ఎమ్ ఎల్ సి ఎన్నికలలో, స్థానిక సంస్థల ఎన్నికలలోఘన విజయం సాధిస్తుందని ఆయన తెలిపారు. సూర్యాపేట జిల్లాలో రాబోయే రోజుల్లో బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేస్తామని, జిల్లా ప్రజలు బిజెపికి మద్దతుగా వున్నారని అన్నారు. ఇటీవల జిల్లాలో మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులు పెద్దసం ఖ్యలో బిజెపి సభ్యత్వం తీసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి ఆబిద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సంద్యాల సైదులు, తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, మాజీ కౌన్సిలర్ గోగుల రమేష్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పందిరి రామ్ రెడ్డి, ఉప్పు శ్రీనివాస్, రాపర్తి వెంకన్న, పేర్వాల లక్ష్మణ రావు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు నెమ్మది నరేష్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుండాగాని జానీ గౌడ్, జిల్లా నాయకులు కోడి లింగయ్య, బండపల్లి శ్రీనివాస్, నూకల శైలేందర్, వాంకుడోత్ శ్రీనివాస్, పిడమర్తి నాగేశ్వరి, పెంద్ర కృష్ణ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి విజయం సాధించడం పై సంబరాలు జరుపుకున్న హయత్ నగర్ బిజెపి నాయకులు



**హయత్ నగర్ నీలగిరి వార్త (పిబ్రవరి8) :**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదేశాలతో డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అనంతరం నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి భారత్ మాతాకీ జై ,నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, జిల్లా ఎస్సీమోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు వస్పరి వెంకటేష్,పిట్టల జంగం, క్రిష్ణ , బాలు నాయక్ , సురేష్ , శ్రీధర్, శ్రీను, శ్రీకాంత్, విష్ణు లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయం సాధించడం పై సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 08**

మునగాల: మండల పరిధిలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయజనతాపార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా మునగాల మండల బిజెపి కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండలఅధ్యక్షులు బద్దిరాజు కృష్ణప్రసాద్,అధ్యక్షతన విజయోత్సవ సంబరాలను నిర్వహించారు, మండల వివిధ గ్రామాల బిజెపి నాయకులు పాల్గొని నాయకులకు స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి, బిజెపి మండల అధ్యక్షులు బద్దిరాజు కృష్ణ ప్రసాద్, మాట్లాడుతూ ఢిల్లీ లో అవినీతి ఆమ్ ఆద్మీ పార్టీ ని ఓడించి చారిత్రాత్మక తీర్పును ఢిల్లీ ప్రజలు అందించారని అన్నారు. అవినీతి నిర్మూలన లక్ష్యంగా ఏర్పాటు అయిన ఆమ్ ఆద్మీ పార్టీ తన సిద్ధాంతాలను గాలికి వదిలేసిందని, అప్ నాయకులు అవినీతి లో కూరుకుని పోయారని ఆయన అన్నారు. బిజెపి ని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. ప్రజలు బిజెపి ని గెలిపించి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో దేశవ్యాప్తంగా బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రములో బిజెపి ప్రభుత్వం ఏర్పా టు చేస్తుందని ఆయన అన్నారు. బిజెపి ఎమ్ ఎల్ సి ఎన్ని కలలో, స్థానికసంస్థల ఎన్నికలలోఘనవిజయం సాధిస్తుందని ఆయన తెలిపారు. మునగాల మండలంలో రాబోయే రోజుల్లో బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేస్తామని, మండల ప్రజలు బిజెపికి మద్దతుగా వున్నారని అన్నారు. ఇటీవల మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో బిజెపి సభ్యత్వం తీసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, జనరల్ సెక్రెటరీ వీరబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు డి సత్యం, టి లక్ష్మయ్య, డి మధు, ఎం నాగేశ్వరరావు, కే సత్యనారాయణ రెడ్డి, బి గోపి, జి నాగార్జున, ఎం సైదులు, రాజు, ఉపేందర్,వెంకటేష్, తదితరులుపాల్గొన్నారు.

## దాతల పై దురుసుగా ప్రవర్తించిన దేవాలయ ఎండోమెంట్ అధికారి పై చర్యలు తీసుకోవాలి

**:- రాయిరాల సుమన్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 8**



మునగాల మండలం బరాకత్ గూడెం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ%శీ% లోని కోనేరు మెట్ల అభివృద్ధి కొరకు దాతల నుండి డబ్బులు తీసుకున్న దేవాలయ అధికారులు కుల వివక్ష తో భర్త లేని దళిత హిందూ మహిళ పేరును చివరిలో వ్రాశారు అని చైర్మన్ ని, అధికారులను ప్రశ్నిస్తే, సమన్వయము తో శాంతి యూతంగా సమాధానం చెప్పవలసిన ఈవో నువ్వెవరు, నీదేంది అసలు అంటూ దురుసుగా మాట్లాడారు, అని రాయిరాల సుమన్ అన్నారు. దాతలకు కనీసం సమాచారం ఇవ్వలేదు అని అడిగినందుకు దౌర్జన్యం గా దురుగా, వ్యాంగంగా సమాధానం చెప్తున్నారు అని తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నల్లగొండ వారికి చరవాణి ద్వారా సంప్రదించాలి అని ప్రయత్నించిన వారు స్పందించలేదు అని అన్నారు. గతంలో ఉన్న ఈవో కారణంగా దేవాలయనికి సుమారుగా 4 లక్షల నష్టం జరిగింది అని, వెంటనే అడిట్ నిర్వహించి చర్యలు తీసుకోవాలి అని కోరారు. 80 యేండ్ల స్వాతంత్ర దేశం లో నేటికీ దళితుల పట్ల వివక్ష చూపిస్తున్నారు అని, కనీసం స్వామి వారి ఊరేగింపు కూడ ఎస్సీ ఎస్టీ బీసీ కాలినిలకు రానివ్వకపోవటం బాధాకరం గా ఉంది అని, వేల సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయానికి నేటికీ ఎస్సీ ఎస్టీ వ్యక్తులు చైర్మన్ లు నియమింపబడవపోవటానికి కుల వివక్ష కారణం అన్నారు. దేవాలయ చైర్మన్ లు ఎస్సీ ఎస్టీ లని నియమించాలి లేదా దేవుని మాన్యాలు మాకు ఇవ్వాలి అని అంబేద్కర్ విగ్రహం సాక్షిగా సుమన్ డిమాండ్ చేశారు.

# పందిరి గుండు తండాలో వేణుగోపాలస్వామి దేవాలయంలో పూజలు

**9 రోజులు జరిగిన దేవాలయంలో పూజలు**

**ఇస్లావత్ గన్యా బావోజి ఆధ్వర్యంలో పూజలు**



నేరడుగోమ్ము దేవరకొండ నీలగిరి వార్త

నేరేడుగోమ్ము మండలంలోని పందిరి గుండు తండా లో శనివారం శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఇస్లావత్ గన్యా బావుజి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్లావత్ గన్యా బాబూజీ గ్రామ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ శనివారం దేవాలయాల్లో స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పిస్తామని తెలిపారు. మాఘ మాసంలో ప్రారంభం అయ్యే వేణుగోపాల స్వామి కి 9 రోజులు ఉపవాసాలు నిర్వహించి పెద్ద ఎత్తున స్వామివారికి పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించామని తెలిపారు. గ్రామ తండాలోని 12 కుటుంబాలు 300 మంది యాటలు కోసుకొని సంబరాలను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం స్వామివారి భక్తితో భజనలను కీర్తనలు డాన్ నృత్యాలను చేస్తామని వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇదే తరహాలో మాఘమాసంలో నిర్వహించేటువంటి కార్యక్రమంలో గ్రామీణ చుట్టుపక్కల గ్రామాల నుండి హైదరాబాద్ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇంద్రవత్ లక్ష్మ నాయక్, ఇస్లావత్ గన్యా నాయక్ బావోజి, థౌర్య, శంకర్, సోమల సోమ్లా , సేవ్య , రవి ,బోడా ,మంత , పాండు, సాయి ,జగన్ ,మంగ్లీ ,బ్రోరో, రామావత్ కృష్ణ, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజె పీ విజయం చారిత్రాత్మక విజయం: జంగిటి మల్లేష్ యాదవ్



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చారిత్రాత్మక విజయం సాధించినందున భారతీయ జనతా పార్టీ సంబరాలు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబరాన్ని అంటినాయి. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి జంగటి మల్లేష్ యాదవ్ గారు మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీ ఆగడాలను లిక్కర్ స్కాంలో ఎన్నో కుంభకోణాలు చేసినటువంటి కేజ్రీ వాల్ ను తన్ని తరిమి తన సొంత నియోజకవర్గంలో కూడా గెలవకుండా బుద్ధి చెప్పి నటువంటి న్యూఢిల్లీ ప్రజలకు అభివందనాలు చేయడం జరిగింది. రాబోయే రోజులలో కూడా మన తెలంగాణ రాష్ట్రంలో ఈ అవినీతి రేవంత్ పాలనను తరిమికొట్టి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని చెప్పడం జరిగింది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటే ఢిల్లీలో ఆప్ పార్టీనీ ఇంటికి పంపినట్లుగానే పంపడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి నాయక్ గారు, మండల ప్రధాన కార్యదర్శి జితేందర్, మండల ఉపాధ్యక్షులు కుంభం యాదగిరి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్ కుమార్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి జహీర్, గంట శీను, రమేష్, చందు, రమేష్, శ్రీకాంత్, విజయ్, మల్లేష్, మత్రు, గణేష్, నాగ, దేవేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మీ సస్పెండ్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ అదే కార్యాలయంలో పని చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. శోభన్ కుమార్ కు డిటిఓ వరంగల్ గా పూర్తి ఆదనపు బాధ్యతలు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిను ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వానికి సరెండర్ చేయగా, ప్రభుత్వం లక్ష్మి ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ రాష్ట్ర రవాణా కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది.

# ఢిల్లీ విజయంతో జోరుగా ఆనందోత్సవాలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం వరంగల్ నగరంలోని అండర్ బ్రిడ్జి ప్రాంతంలో ఢిల్లీలో బిజెపి పార్టీ విజయ కేతనం ఎగరవేయడంతో స్థానిక బిజెపి నాయకులు ముత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి ఆనంద ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త రాజేష్, రమేష్, మల్లయ్య, నారాయణ, జనార్ధన్, పూర్ణచందర్, ముత్తినేని సత్యనారాయణ, తోట రమేష్, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**2009 -2010 ఎస్ ఎస్ సి బ్యాచ్ బి సెక్షన్**

**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి**

దేవరకొండ నీలగిరి వార్త

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మర్చిపోలేని మధురానుభూతి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటూ ఆనాటి తరగతి గదిలో విద్యార్థినీ విద్యార్థులుగా తారతమ్యం లేకుండా బాల్యంలో గడిపిన 15 సంవత్సరాల తర్వాత మధుర జ్ఞాపకాలు పదిలంగా స్నేహితులతో గడుపుకున్నారు. 2009 -2010 కొండమల్లేపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ బి సెక్షన్ ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడం కోసం తమ వంతుగా దండన చేసిన వృత్తి ధర్మంగా చేసినదే తప్ప వ్యక్తిగత దురుద్దేశం లేదని తెలిపారు. నేడు విద్యార్థులని చూస్తే వివిధ రంగాలలో స్థిరపడి పిల్లాపాపలతో సుఖ జీవితం గడుపుతూ తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చారని తెలిపారు. విద్యా బోధన చేసిన పాఠశాలలో ఎంతో సంతృప్తినిచ్చిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందించారు . నిర్వాహకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధన తమ జీవితాలను మార్చిందని ఉపాధ్యాయులను ఎన్నటికీ మర్చిపోలేని తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అపురూప సమ్మేళనం ద్వారా గ్రూపు విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి అవసరాలు ఏర్పడిన ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకునే విధంగా ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్ల వెంకట్ రెడ్డి జగపతి రావు దామెర మురళి ,వేమారెడ్డి , కర్నాటి వెంకటేశ్వర్లు ,వనం చంద్రమౌళి నక్క వెంకట్ నారాయణ, పాండరయ్య, జయరాం ,పెద్దన్న, నర్సింగ్ రావు, బాల్ రెడ్డి, బక్కయ్య, ఏడుకొండలు, ఈదయ్య, ఎన్ వెంకటేశ్వర్లు, చంద్రయ్య ,ఆర్గనైజర్స్ గెంటేల రమేష్, రవి, వెంకటేష్, బావండ్ల ,సాయికుమార్, యూనిస్, ప్రవీణ్ ,భూతరాజు, రమేష్ ,హనుమ, సర్దార్ ,కోట్ల వినోద్, వసుకుల ప్రవీణ్, రామంజమ్మ, రాణి, కళావతి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతి హై స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**ప్రధానమంత్రి ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రి**

**కరస్పాండెంట్ ఉపాధ్యాయులుగా అలరించిన**

**విద్యార్థిని విద్యార్థులు**

**అధ్యంతం ఉపాధ్యాయులుగా పాఠశాలలో**

**విద్యాబోధన చేసిన విద్యార్థులు**

**వేషాధారణతో అలరించిన విద్యార్థిని**

**విద్యార్థులు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని రవీంద్ర భారతి హై స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ముస్తాబై పాఠశాలలో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చిన్నతనం నుండి స్వయం పాలన దిశగా అడుగులు వేయడానికి స్వపరిపాలన ఎంతో దోహదం చేస్తుంది అని తెలిపారు. కరస్పాండెంట్ లక్ష్మి హెడ్మాస్టర్ కె.వెంకట్ రెడ్డి, పాల్గొనగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఎం. ఇందు, ఎంఈఓ గా ఏ. శివ , డీఈవోగా ఏ .అజయ్ , కలెక్టర్ గా పి .శ్వేత, జెడ్పి చైర్ పర్సన్ గా టి .అజయ్ విద్యాశాఖ మంత్రిగా ఎన్.సాగర్, ముఖ్యమంత్రిగా కే. అశోక్‌లు చక్కటి వేషధారణలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి,కరస్పాండెంట్ లక్ష్మి బహుమతి ప్రధానం చేయడం జరిగినది.

# ఐక్య ఉద్యమాలతోనే ఇండ్ల స్థలాలు సాధ్యం

**- దశల వారి ఉద్యమాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలి**

**- జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు**

**- యుద్ధభేరి మోగించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి 8 :

మూడు దశాబ్దాల జర్నలిస్టుల సొంతింటి కల సహకారం చేసుకునేందుకు జర్నలిస్టులు ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఖమ్మం స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన శనివారం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకోసం జరిగిన యుద్ధభేరి సన్నహాక సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పాల్గొని ప్రసంగించారు. అనేక ఏండ్లుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగించటం బాధాకరమని అన్నారు. ఇప్పటికే అనేకమార్లు మంత్రులను, అధికారులను సంప్రదించామని కానీ అనుకున్న లక్ష్యం ఇంకా నెరవేరలేకపోవడం బాధను కలిగిస్తుందన్నారు. మూడు ప్రధాన జర్నలిస్ట్ యూనియన్లు అయిన ఐజేయు, టీజేఎఫ్, ఫెడరేషన్ తో పాటు హౌసింగ్ సొసైటీ కృషితో అధికారుల ఆమోదంతో ఏ అడ్డంకి లేకుండా ఇండ్ల స్థలాలు వచ్చాయనుకున్న సందర్భంలో కుంటి సాకులతో అడ్డు పడడం తీవ్ర నిరాశలకు లోనయ్యామని అన్నారు. మూడు ప్రధాన యూనియన్లు, హౌసింగ్ సొసైటీ తో పాటు ప్రెస్ క్లబ్ కమిటీతో కలసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్రెస్ క్లబ్ వేదికగా యుద్ధభేరి మోగించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, టీజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు అమరవరపు కోటేశ్వరరావు, పసుపులేటి సత్యనారాయణ, హెచ్ఎంటీవీ గణేష్, సీనియర్ సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారులు నామా పురుషోత్తం, బిక్కి గోపి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, జర్నలిస్ట్ నాయకులు టిఎస్ చక్రవర్తి, ఎస్.కె జానీపాషా, మేడి రమేష్, గోవింద్, సంతోష్, పాశం వెంకటేశ్వర్లు, పానకాలరావు, అంతోటి శ్రీనివాస్, ఖాసిం, ప్రభాకర్ రెడ్డి, మందుల వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరరావు, నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకట్ రెడ్డి, బాబు, పులిశ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బిక్షం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలో నూనె గింజల సాగుపై వృతి నైపుణ్య శిక్షణ ముగింపు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆత్మ వరంగల్ సౌజన్యంతో, కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు నందు నూనె గింజలు ,మొక్కజొన్న ఆయిల్ పామ్ సాగుపై కొనసాగుతున్నా వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్ర మం ఆరవ రోజుతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నూనె గింజ పంటలు మరియు ఆయిల్ పామ్ పంటలపై శిక్షణ ప్రాముఖ్యతను సంతరించుకుందని చెప్పారు. మన రాష్ట్రం ఈ పంటలను సాగు చేసుకుని రైతుల యొక్క నికర ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చుని ఇవి మంచి ప్రత్యామ్నాయ పంటలని తెలియజేశారు డాక్టర్ సి.హెచ్.సౌమ్య సేద్య విభాగ శాస్త్రవేత్త ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలోని ముఖ్య అంశాలను తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. చివరిగా గ్రామ యువతకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రాజు, గ్రామీణ యువత, కెవికె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

స్థానిక సిద్దార్థ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు శనివారం మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆడుతూ పాడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుతం విద్య వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయని తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతో పాటు సంస్కృతి. సంప్రదాయాలపై బంధుత్వాలపై అవగాహన కల్పించారని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు చిట్టేడి ప్రభాకర్ రెడ్డి. మారెడ్డీ వెంకటరెడ్డి, నారాయణరెడ్డి. వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆంజనేయులు, దుండిగళ్ల అశోక్, సులేమాన్, చక్రధర్, యాదయ్య, వజీర్, నాటి విద్యార్థులు డాక్టర్ రసూల్, ఖదీర్, దీప్లా, శివగౌడ్, హనుమ కార్తీక్ అన్నపూర్ణ సంధ్య, సుజాత, స్వాతి, రచన ,రవి తదితరులు పాల్గొన్నారు.

# గెలుపొందిన వారికి బహుమతులు అందజేత



నాంపల్లి నీలగిరి వార్త ఫిబ్రవరి,08:

నల్గొండ జిల్లా పోలీస్ శాఖ తరపున మిషన్ పరివర్తన్- యువతేజం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ప్రభుత్వ మండల స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 6నుంచి 8వరకు నిర్వహించినారు. ఈ పోటీలలో విజేతగా నాంపల్లి లోకల్ టీం ప్రథమ స్థానం గెలుచుకోగా రెండవ స్థానం గట్లమల్లపల్లి, మూడవ స్థానం ఆదర్శ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ప్రథమ బహుమతి రూ.5000 ద్వితీయ రూ.2500, తృతీయ బహుమతి గా రూ.1500 తో పాటు గోల్డ్ మెడల్స్ ,షీల్డ్ విజేతలకు నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనంతుల నవీన్ కుమార్, స్థానిక ఎస్సై మొగుళ్ల శోభన్ బాబు చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడల వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని ,శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఎదుగుతారని అన్నారు.

# క్రీ. శే.. ప్రో. మూల వెంకట్ రెడ్డి స్మారక వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

క్రీ. శే.. ప్రో. మూల వెంకట్ రెడ్డి స్మారక వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్‌ను స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 15,16 తేదీల్లో హనుమకొండ జె.ఎన్.ఎస్ మైదానంలోజరిగే ఈ వాలీబాల్ పోటీల్లో మొదటి నాలుగు ఉత్తమ జట్లకు చెందిన విజేతలకు జ్ఞాపికతో పాటు 20వేలు, 15 వేలు, 10వేలు, 5వేలు చొప్పున నగదు పురస్కారాలు అందజేయబడుతాయని యువత పెద్ద సంఖ్యలో హాజరై ఈ వాలీబాల్ టోర్నమెంట్ను విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగయ్య,బొబ్బిలి వెంకట్ రెడ్డి, బొబ్బిలి లింగారెడ్డి, సుధాకర్,సారంగపాణి,ద్రోణచారి,శేఖర్ గౌడ్, సుధాకర్ రాజు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం వివాహ వేడుకల్లో పాల్గొని కోల వెంకన్న కుమారుడు. భరత్ కళ్యాణ్, కమ్మంపాటి యాదగిరి . కుమారుడు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

